క్లుప్తంగా

పుట్టగొడుగుల శిక్షణ ప్రారంభం

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ బయోసైన్స్, సెరికల్చర్ విభాగం ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఇచ్చే శిక్షణ కార్యక్రమం గురువారం వర్సిటీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ సుజాతమ్మ మాట్లాడుతూ పుట్టగొడుగులలో ఉండే స్పెషల్ న్యూట్రీయన్స్ కండరాల కదలికలకు, జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు, వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడతాయన్నారు. పుట్టగొడుగుల సాగుతో మంచి దిగుబడులు సాధించే ఆదాయ వనరుగా చెప్పవచ్చన్నారు. కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ జీవనజ్యోతి, ప్రొఫెసర్ సావిత్రి, శిక్షణకు హాజరైన మహిళలు పాల్గొన్నారు.

సాంకేతిక సాగుతో అధిక దిగుబడులు

ఏర్పేడు: ఆధునిక సాంకేతిక పద్ధతులతో పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో రైతు రుణ మేళా జరిగింది. ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచవచ్చని తెలిపారు. డ్రమ్ సీడర్ విధానంతో కూలీల ఖర్చు తగ్గుతుందని వివరించారు. రాస్ ద్వారా 123 మంది రైతులకు 68.4 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, ఫీల్డ్ అధికారి వెంకట్ కుమార్, ఎంఐఎస్ మునిపార్థసారథి, మునీంద్ర, తిరుపాల్ పాల్గొన్నారు.

రేణిగుంట తహసీల్దార్‌గా నాగేశ్వరరావు



రేణిగుంట: తహసీల్దార్‌గా నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల నుంచి ఆ యన ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడకి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది, మండల ప్రముఖులు పుష్పగుచ్ఛాలతో స్వా గతం పలికారు. పలువురు ప్రజాప్రతినిధులు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

10న వాలీబాల్ పోటీలు

బైరెడ్డిపల్లె: బాట గంగమ్మ జాతర సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 10న బైరెడ్డిపల్లెలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విన్నర్స్‌కు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, 4వ బహుమతి రూ.10వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులైన శేఖర్‌గౌడు, లియాఖత్ ఆలీ, విద్యాసాగర్, ప్రవీణ్‌కుమార్, హనుమంతురెడ్డి స్మారకార్థం నిర్వహించనున్న ఈ పోటీలలో ఉమ్మడి జిల్లాల వారే కాకుండా ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల వారు 9703226723, 9908585899, 9652929909 నంబర్లకు సంప్రదించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

మీ ఓటు నమ్మకానికి వేయండి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి నగర ప్రజలంతా మీ ఓటును నమ్మకానికి వేయాలని డిప్యూటీ మేయర్ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి కోరారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో అభినయ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మాత్రమే పనిచేశారే తప్ప నగరాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే తిరుపతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఇందులో భాగంగానే 18 మాస్టర్‌ప్లాన్ రోడ్లు, 7 ఫ్రీ లెఫ్టులు, 5 స్లిప్‌వే రోడ్లు, అలాగే నగర కూడళ్లను సుందరీకరించి అందమైన మెరుగులు దిద్దడం జరిగిందన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వాడిగా ప్రతి సమస్యపై తనకు అవగాహన ఉందన్నారు. ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలో కూడా తెలుసునన్నారు. వీటన్నింటిని అధిగమించి రాష్ట్రంలోనే తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ కంపెనీలు తీసుకొచ్చి యువత వలస వెళ్లకుండా ఇక్కడే ఉపాధి పొందేలా చేస్తానన్నారు. ఇదంతా జరగాలంటే మీ అందరి మద్దతు నాకు అవసరమని వచ్చే ఎన్నికల్లో తనకు అందరి మద్దతు ఉంటే ఏదైనా సాధిస్తానని చెప్పారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి

ప్రపంచం కీర్తించేలా ఎంబీయూ విద్యార్థుల ప్రతిభ

- గోకర్ణ పార్తగలి జీవోత్తమ మఠాధిపతి విద్యాధీశ తీర్థశ్రీపాద వడేర్‌స్వామి
- మోహన్‌బాబు యూనివర్సిటీ సందర్శన

తిరుపతి రూరల్/చంద్రగిరి: శ్రీవారి పాదల చెంత ఆధ్యాత్మిక వెలుగుల మధ్య ఏర్పాటు చేసిన మోహన్‌బాబు యూనివర్సిటీ విద్యార్థులు ప్రపంచం కీర్తించేలా ఎదుగుతారని కర్ణాటకలోని శ్రీసంస్థన్ గోకర్ణ పార్తగలి జీవోత్తమ మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థప్రసాద వడేర్‌స్వామి తెలిపారు. రంగంపేటలోని మోహన్‌బాబు యూనివర్సిటీని గురువారం ఆయన సందర్శించారు. వర్సిటీ పరిసరాలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. అనంతరం ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి ఉపదేశం చేశారు. దేశవ్యాప్తంగా తాను చాలా యూనివర్సిటీలను సందర్శించానని, కానీ తిరుమల క్షేత్రంలో స్వామి వారి పాదల చెంత వెలసిన మోహన్‌బాబు యూనివర్సిటీని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుని అనుగ్రహం ఉంటే ఏదైనా సాధించవచ్చని మోహన్‌బాబు ఈ వర్సిటీ ఏర్పాటు ద్వారా రుజువు చేశారని కొనియాడారు. భక్తికి, విద్యకు దగ్గర సంబంధం ఉందని ఎంబీయూ చాన్స్‌లర్ డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీయూ వైస్ చాన్స్‌లర్ ఆచార్య నాగరాజరావు, రిజిస్ట్రార్ సారథి, డీన్లు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.



శ్రీమద్ విద్యాధీశ తీర్థశ్రీపాద వడేర్‌స్వామికి జ్ఞాపికను అందిస్తున్న డాక్టర్ మోహన్‌బాబు

ఘనంగా మహా రుద్రాభిషేకం

తిరుపతి కల్చరల్: హైదరాబాద్‌కు చెందిన శ్రీగురుదత్త మఠం వ్యవస్థాపకుడు సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో రెండురోజుల పాటు తలపెట్టిన మహా రుద్రాభిషేక సహిత శ్రీదేవి పూజా మహోత్సవాలు గురువారం శ్రీపద్మావతి కల్యాణ మండపం బ్లాక్-2లో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ మండపాలలో సుమారు 60 మందికి పైగా రుత్వికులు పాల్గొని వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు మహా రుద్రాభిషేకంతో పాటు చండీపారాయణం, చండీహోమం, రుద్ర, నక్షత్ర, నవగ్రహ, వాస్తు లక్ష్మీ గణపతి వంటి హోమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు మహారుద్రాభిషకంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ లోకకల్యాణార్థం, మానవాళి సుభిక్షతను కాంక్షిస్తూ గత 19 ఏళ్లుగా ప్రతి ఏటా పుష్యమాసం బహుళ చతుర్దశి నాడు వివిధ ప్రాంతాల్లో ఈ మహారుద్రాభిషేక సహిత శ్రీదేవి పూజామహోత్సవాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది తిరుమల శ్రీవారి పాదాల చెంతనున్న ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో రెండురోజుల పాటు రుత్వికులచే ఈ మహా రుద్రాభిషేక సహిత శ్రీదేవి పూజా మహోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా రెండవ రోజైన శుక్రవారం శ్రీకామాక్షి అమ్మవారికి పదివేల సార్లు శ్రీసూక్త, దుర్గాసూక్తములతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. మానవాళి క్షేమం కోసం చేపడుతున్న ఈ మహా రుద్రాభిషేక సహిత శ్రీదేవి పూజా మహోత్సవంలో భక్తులంతా పాల్గొని పరమేశ్వరుడు, అమ్మవారి కృపాకటాక్షాలు అందుకోవాలని ఆయన కోరారు.



మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్న శ్రీగురుదత్త మఠం వ్యవస్థాపకుడు సూర్యనారాయణమూర్తి

నేడు ఆలయంలో తై అమావాస్య పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం తై అమావాస్యను పూజలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలయం నుంచి శ్రీస్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి భరద్వాజ తీర్థంలోని శివాలయానికి తీసుకెళ్లి విశేష పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నైవేద్యం, మంత్రపుష్పం, హారతుల అనంతరం స్వామి,అమ్మవార్లను బ్రహ్మగుడి, నాలుగు మాడవీధుల గుండా ఊరేగింపు నిర్వహించన్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

11న అయోధ్యకాండ పారాయణం

తిరుమల: లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం 7వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కొనసాగనే ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 22 నుంచి 25వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 155 శ్లోకాలు, యోగ వాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేయనున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పాకాల : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వాణిశ్రీ సిబ్బందితో కలసి గురువారం పరిశీలించారు. దామలచెరువు జెడ్పీ హైస్కూల్, చుట్టపక్కల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు క ల్పించాలని సిబ్బందికి సూచించారు. డీటీ మోహ న్, జూనియర్ అసిస్టెంట్ పవన్‌కుమార్, వీఆర్వో విజయ్‌కుమార్, బీఎల్‌ఓలు చందన, దీప్తి, కార్తీక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు స్టోర్ రూమ్‌లో అగ్ని ప్రమాదం


కలువాయి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని నాడు - నేడు స్టోర్ రూమ్‌లో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల విలువైన ఎలక్ట్రికల్ సామగ్రి దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నాడు-నేడు పనులకు సంబంధించిన సామగ్రిని పాఠశాలలోని గదిలో భద్రపరిచారు. ఈ క్రమంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోయాయి. సరైన సమయంలో మంటలను అదుపు చేయడంతో రూ.10 పది లక్షలు విలువైన తలుపులు, ఇతర వస్తువులను కాపాడగలిగారు. హెచ్‌ఎం అబ్బాస్ అలీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ అయ్యప్ప సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కండలేరులో 11.452 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.452 టీఎంసీల నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 260 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్వీయూలో 'వర్క్‌షాప్ ఆన్ చెస్'

తిరుపతి సిటీ: ఎస్వీయూ చెస్ క్రీడలో శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎం శివశంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో వర్క్‌షాప్ ఆన్ చెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన విద్యార్థినులకు ఎస్వీయూలో నిపుణులైన కోచ్‌ల ద్వారా చదరంగం క్రీడలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా చెస్‌కు సంబంధించి బేసిక్ రూల్, చెస్‌లో టెక్నిక్స్, సింపుల్ మెథడ్‌తో గేమ్‌ను ప్రారంభించడం వంటి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల ఉమ్మడి జిల్లాల విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం రూ.100 చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు డీవీ బాల చంద్ర 8019100750, కోచ్ వీ.బాలజీ చౌదరి 9441661610 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ శివశంకర్‌రెడ్డి

ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపి టెక్నిక్స్‌పై జాతీయ సదస్సు

తిరుపతి సిటీ: ఎస్వీయూ జువాలజీ విభాగం, తిరుపతి ఐజర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్వీయూ సెనేట్ హాల్‌లో గురువారం ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపీ టెక్నిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ సైంటిఫిక్ రీసెర్చ్ పురోగతిని పెంపొందించే ఉద్దేశంతో ప్రాజెక్ట్ హోల్డర్లకు సోషియల్ సైంటిఫిక్ బాధ్యతను అప్పగించింది. ఇందులో భాగంగా దేశంలోని ఫ్యాకల్టీ సభ్యులను ఒక చోట చేర్చి అత్యాధునిక ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపి అప్లికేషన్లను అన్వేషించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ జాతీయ సదస్సులో ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపీ టెక్నిక్స్‌పై ఔత్సాహికులకు, పరిశోధకులకు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. సదస్సులో రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్, ప్రిన్సిపల్ కేటీ రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ కిషోర్, రామ్‌కుమార్, రాజశేఖర్, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సును ప్రారంభిస్తున్న ముఖ్యఅతిథులు

వైఎస్సార్‌సీపీలోనే ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యం



ఆత్మీయ సమావేశంలో సంఘీభావం ప్రకటిస్తున్న వైఎస్సార్‌సీపీ మైనారిటీ ప్రతినిధులు

- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు జెండా ఎగరేద్దాం
- మైనారిటీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ సయ్యద్‌షఫీ అహ్మద్ ఖాద్రీ

తిరుపతి కల్చరల్: కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయడమే కాక ముస్లింల సంక్షేమంతో పాటు వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఆదరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మైనారిటీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహమద్ ఖాద్రీ తెలిపారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపునకు ఐక్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఆఫీసర్స్ క్లబ్‌లోని ఫంక్షన్ హాల్లో తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు విక్టరీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు తిరుపతి జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగంలో 32 మంది పదవులు పొందడం అభినందనీయం అన్నారు. సీఎం జగన్ చేస్తున్న ముస్లింలకు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివన్నారు. ఈ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ సీట్లు ఇవ్వడంతో పాటు ఒక ఎంపీ సీటు కూడా ముస్లింలకు కేటాయించి సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలను కచ్చితంగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ ప్రతినిధులకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ మహ్మద్ రసూల్, డాక్టర్ మస్తానమ్మ షేక్ యాజినీబాషా, అబ్దుల్ లతీఫ్, షేక్ గఫూర్, డి.మహబూబ్ బాషా, షర్మిల, తిరుపతి జిల్లాలోని నియోజకవర్గాల మైనారిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



నియామకపత్రాలు అందజేస్తున్న మైనారిటీ నేతలు

జగనన్న పాలన స్వర్ణయుగం



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రగిరి సమన్వయకర్త, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



సమావేశానికి హాజరైన మహిళలు

- ఎన్ని జెండాలు ఏకమైనా.. జగనన్న అజెండాకే ప్రజాశీస్సులు
- 99 శాతం అమలు ఘనత వైఎస్సార్ సీపీదే
- ప్రజాపాలనలో కీలక సంస్కరణలు
- అన్ని రంగాల్లో ప్రగతికి సోపానం
- ప్రజలే కుటుంబంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవా కార్యక్రమాలు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: అన్ని వర్గాల ప్రజల కష్టాలను తీర్చి ఆదుకున్న జగనన్న పాలన సంక్షేమానికి స్వర్ణయుగమని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మిట్టకండ్రిగ, కుప్పంబాదూరు, సీకాలేపల్లి, నెత్తకుప్పం, అనుప్పల్లి పంచాయతీల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ఈకార్యక్రమానికి విశేష ఆధరణ లభించింది. ఆయా గ్రామాల్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. జైజగన్ నినాదాలు హోరెత్తాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధుల జాబితా బోర్డును మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. నెమళ్లగుంటపల్లెలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. యువత బైక్‌ర్యాలీతో మోహిత్‌రెడ్డికి స్వాగతం పలికారు.

ప్రజా పాలనలో కీలక సంస్కరణలు

ఎన్ని జెండాలు ఏకమైనా సీఎం జగనన్న అజెండాకే ప్రజాశీస్సులు లభిస్తోందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మెరుగైన ప్రజాపాలనకు సీఎం జగనన్న కీలక సంస్కరణలు చేట్టారని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు అన్ని రంగాలలో ప్రగతికి సోపానంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆర్థిక ప్రగతిలో సంక్షేమ రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ వారి ఆర్థిక పురోగతికి సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. నాణ్యమైన విద్య, వైద్యం, మెరుగైన పోషణ, జీవనోపాధికి జగనన్న అనేక పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు.

ప్రతి ఇంటికీ చేకూరిన లబ్ధిని బ్యాంకు ఖాతాలే తెలియజేస్తాయన్నారు. హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే మన ఇంటికే చేరాలంటే జగనన్న సైనికుల్లా పని చేద్దామని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

చంద్రగిరి ప్రజల రుణం తీర్చుకోలేనిది

చంద్రగిరి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సాధారణ కార్యకర్త అయిన ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ప్రజలు అక్కున చేర్చుకున్నారని అన్నారు. అందుకే ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఎనలేని సేవ చేస్తున్నారని వెల్లడించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేశారన్నారు. రాయలచెరువుకు గండి పడి ప్రజలు ఆందోళన చెందుతున్న క్రమంలో ఎమ్మెల్యే మునక ప్రాంత ప్రజలకు ఆపద్బాంధువుడిగా నిలిచి భరోసా కల్పించారని తెలిపారు. రాయలచెరువు వద్దే ఉంటూ అలుపెరగకుండా కట్ట బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు. పల్లెల ప్రగతికి రూ.కోట్ల తుడా నిధులను వెచ్చించారన్నారు. సొంత నిధులతో ప్రజలకు పండుగ కానుకలు, పెళ్లికానుకలు, సంతల్లో ఉచిత భోజన సదుపాయాలు, కూరగాయల విక్రయానికి రైతులకు ఉచిత గేటు వంటి సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. ఆయన తనయుడిగా ప్రజా సేవలో తరించేందుకు మీ ముందుకు వచ్చానని, సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

పలు ప్రారంభోత్సవాలు..

కుప్పంబాదూరులో రూ.25లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, నెత్తకుప్పంలో రూ.23.90 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం, వాటర్ ప్లాంట్, కొత్త వేపకుప్పంలో ఆర్వో ప్లాంట్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవం.. వీరరాఘవస్వామి కల్యాణం



వీరరాఘవస్వామి కల్యాణం నిర్వహిస్తున్న రిత్వికులు

నారాయణవనం: స్థానిక కనకవల్లీ, వేదవల్లీ సమేత వీరరాఘవస్వామి కల్యాణం గురువారం రాత్రి కనుల పండువగా జరిగింది. వీరరాఘువ్వ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కనకవల్లీ, వేదవల్లీ సమేత వీరరాఘవ స్వామికి శాస్త్రోక్తంగా రిత్వికులు కల్యాణాన్ని జరిపించారు. అధిక సంఖ్యలో పట్టుశాలి కులస్తులు, మహిళలు కల్యాణాన్ని వీక్షించారు. శుక్రవారం రాత్రి గరుడ వాహనంపై వీరరాఘవ స్వామి ఊరేగింపు ఉంటుందని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది.

క్లుప్తంగా

ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవకు ఫొటోగ్రాఫర్ల ఫిదా

- కెమెరా సృష్టికర్తకు అరుదైన నివాళి


తుడా పార్క్‌కు డాగూరే పేరుతో ఏర్పాటు చేసిన బోర్డు

తిరుపతి రూరల్: కెమెరా సృష్టికర్త, ఫొటోగ్రఫి పితామహుడు లూయిస్ జాక్వెస్ మండే డాగూరేకు చంద్రగిరి నియోజకవర్గంలో అరుదైన నివాళిని అర్పించారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరవతో తిరుపతి రూరల్ మండలం తిరుచానూరులో తుడా పార్క్ స్థలానికి లూయిస్ జాక్వెస్ మండే డాగూరే పేరు పెట్టారు. ఆమేరకు గురువారం బోర్డును ఏర్పాటు చేశారు. పార్కులో కమ్యూనిటీ హాల్‌ను కూడా నిర్మించారు. త్వరలో డాగూరే విగ్రహం కూడా ఏర్పాటు చేయనున్నారు. ఫోటోగ్రఫీ పితామహుడికి అరుదైన గౌరవం కల్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డికి అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచం కీర్తించేలా ఎంబీయూ విద్యార్థుల ప్రతిభ


శ్రీపాద వడేర్‌స్వామికి జ్ఞాపిక అందిస్తున్న ఎంబీయూ చాన్స్‌లర్ డాక్టర్ మోహన్‌బాబు

తిరుపతి రూరల్/చంద్రగిరి: శ్రీవారి పాదల చెంత ఆధ్యాత్మిక వెలుగుల మధ్య ఏర్పాటు చేసిన మోహన్‌బాబు యూనివర్సిటీ విద్యార్థులు ప్రపంచం కీర్తించేలా ఎదుగుతారని కర్ణాటక శ్రీసంస్థన్ గోకర్ణ పార్తగలి జీవోత్తమ మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థప్రసాద వడేర్‌స్వామి తెలిపారు. రంగంపేటలోని మోహన్‌బాబు యూనివర్సిటీని గురువారం ఆయన సందర్శించారు. వర్సిటీ పరిసరాలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. అనంతరం ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి ఉపదేశం చేశారు. దేశవ్యాప్తంగా తాను చాలా యూనివర్సిటీలను సందర్శించానని, కానీ తిరుమల పాదల చెంత వెలసిన మోహన్‌బాబు వర్సిటీని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుని అనుగ్రహం ఉంటే ఏదైనా సాధించవచ్చని మోహన్‌బాబు ఈ వర్సిటీ ఏర్పాటు ద్వారా రుజువు చేశారని కొనియాడారు. భక్తికి, విద్యకు దగ్గర సంబంధం ఉందని ఎంబీయూ చాన్స్‌లర్ డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. ఎంబీయూ వైస్ చాన్స్‌లర్ ఆచార్య నాగరాజ రావు, రిజిస్ట్రార్ సారథి, డీన్లు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పాకాల : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వాణిశ్రీ సిబ్బందితో కలసి గురువారం పరిశీలించారు. దామలచెరువు జెడ్పీ హైస్కూల్, చుట్టు పక్కల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. డీటీ మోహన్, జూనియర్ అసిస్టెంట్ పవన్‌కుమార్, వీఆర్వో విజయ్‌కుమార్, బీఎల్‌ఓలు చందన, దీప్తి, కార్తీక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

10న వాలీబాల్ పోటీలు

బైరెడ్డిపల్లె: బాట గంగమ్మ జాతర సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 10న బైరెడ్డిపల్లెలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విన్నర్స్‌కు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.30వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, 4వ బహుమతి రూ.10వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల వారే కాకుండా ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల వారు 9703226723, 9908585899, 9652929909 నంబర్లకు సంప్రదించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

జగనన్న పాలన స్వర్ణయుగం


కార్యక్రమంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి సభకు హాజరైన జనం

- ఎన్ని జెండాలు ఏకమైనా.. జగనన్న అజెండాకే ప్రజాశీస్సులు
- 99 శాతం అమలు ఘనత వైఎస్సార్ సీపీదే
- ప్రజాపాలనలో కీలక సంస్కరణలు
- అన్ని రంగాల్లో ప్రగతికి సోపానం
- ప్రజలే కుటుంబంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవా కార్యక్రమాలు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: అన్ని వర్గాల ప్రజల కష్టాలను తీర్చి ఆదుకున్న జగనన్న పాలన సంక్షేమానికి స్వర్ణ యుగమని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మిట్ట కండ్రిగ, కుప్పంబాదూరు, సీకాలేపల్లి, నెత్తకుప్పం, అనుప్పల్లి పంచాయతీల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. ఆయా గ్రామాల్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. జైజగన్ నినాదాలు హోరెత్తాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధుల జాబితా బోర్డును మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. నెమళ్ల గుంటపల్లెలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. యువత బైక్‌ర్యాలీతో మోహిత్ రెడ్డికి స్వాగతం పలికారు.

ప్రజా పాలనలో కీలక సంస్కరణలు

ఎన్ని జెండాలు ఏకమైనా సీఎం జగనన్న అజెండాకే ప్రజాశీస్సులు లభిస్తోందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మెరుగైన ప్రజా పాలనకు సీఎం జగనన్న కీలక సంస్కరణలు చేట్టారని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు అన్ని రంగాలలో ప్రగతికి సోపానంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆర్థిక ప్రగతిలో సంక్షేమ రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ వారి ఆర్థిక పురోగతికి సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని మోహిత్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య, వైద్యం, మెరుగైన పోషణ, జీవనోపాధికి జగనన్న అనేక పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ప్రతి ఇంటికీ చేకూరిన లబ్ధిని బ్యాంకు ఖాతాలే తెలియజేస్తాయన్నారు. హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఇలాగే మన ఇంటికే చేరాలంటే జగనన్న సైనికుల్లా పని చేద్దామని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

చంద్రగిరి ప్రజల రుణం తీర్చుకోలేనిది

చంద్రగిరి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సాధారణ కార్యకర్త అయిన ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ప్రజలు అక్కున చేర్చుకున్నారని అన్నారు. అందుకే ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఎనలేని సేవ చేస్తున్నారని వెల్లడించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేశారన్నారు. రాయలచెరువుకు గండి పడి ప్రజలు ఆందోళన చెందుతున్న క్రమంలో ఎమ్మెల్యే మునక ప్రాంత ప్రజలకు ఆపద్బాంధవుడిగా నిలిచి భరోసా కల్పించారని తెలిపారు. రాయలచెరువు వద్దే ఉంటూ అలుపెరగకుండా కట్ట బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు. పల్లెల ప్రగతికి రూ.కోట్ల తుడా నిధులను వెచ్చించారన్నారు. సొంత నిధులతో ప్రజలకు పండుగ కానుకలు, పెళ్లికానుకలు, సంతల్లో ఉచిత భోజన సదుపాయాలు, కూరగాయల విక్రయానికి రైతులకు ఉచిత గేటు వంటి సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. ఆయన తనయుడిగా ప్రజా సేవలో తరించేందుకు మీ ముందుకు వచ్చానన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు.



పార్టీ జెండా ఆవిష్కరణ, వైఎస్సార్‌కు నివాళి

పలు ప్రారంభోత్సవాలు..

కుప్పంబాదూరులో రూ.25లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, నెత్తకుప్పంలో రూ.23.90 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం, వాటర్ ప్లాంట్, కొత్తవేపకుప్పంలో ఆర్వో ప్లాంట్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గజమాలతో సత్కరిస్తున్న పార్టీశ్రేణులు


గ్రామస్తులకు అభివాదం..


ఆర్వో ప్లాంట్ వద్ద నీటిని అందిస్తున్న మోహిత్‌రెడ్డి


అశేష జనం నడుమ సభా ప్రాంగణానికి వెళ్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

సంక్షేమ సారథి జగనన్నకే మా మద్దతు

- రామిరెడ్డిపల్లెలో గడప గడపకులో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ
- ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి సేవలను మరువమన్న జనం


రామిరెడ్డిపల్లెలో పథకాల లబ్ధిని వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇస్తామని రామిరెడ్డిపల్లె పంచాయతీవాసులు మాట ఇచ్చారు. పల్లెల్లో పర్యటిస్తూ.. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ యోగ క్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పట్ల జనం ఆత్మీయతను చాటుతున్నారు. మండలంలోని రామిరెడ్డిపల్లె పంచాయతీలో గురువారం హర్షిత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి అంజలి ఘటించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. గడప గడపలో హారతులతో జనం ఆత్మీయ స్వాగతం పలికారు. ఆయన సంక్షేమ పథకాలతో అందిన లబ్ధిని వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్‌గా మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవ కాశం లేకుండా అందరినీ సమానంగా చూస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవలపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే మద్దతు పలికి భారీ విజయానికి కృషి చేస్తామని గ్రామస్తులు మాట ఇచ్చారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానిస్తూ గజ మాలలతో ఘనంగా సత్కరించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పలువురు మండల స్థాయి నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం


బోడేవాండ్లపల్లెలో కరపత్రాలు అందిస్తున్న చెవిరెడ్డి మంజుల

భాకరాపేట : పార్టీలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ్ముడు సతీమణి చెవిరెడ్డి మంజుల అన్నారు. ఎర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లె పంచాయతీలో గురువారం సర్పంచ్ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత వడ్డిపల్లె రాములవారి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి పల్లెబాట ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు, ప్రతి పల్లెలో అభివృద్ధి పనులు చేసిన వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కరుణాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి, డివిజన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, చంద్రారెడ్డి, పూజారి రమణ, హరి, వెంకటసిద్దులు, కృష్ణయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

పల్లెకు భరోసా..!

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికగా భావించే రైతు భరోసా కేంద్రాలు అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నాయి. రైతుల ఇళ్ల ముంగిటే గ్రామ సచివాలయానికి అనుసంధానంగా ఆర్బీకేలు సేవలు అందిస్తున్నాయి. రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమా నమోదు, విత్తనాలు, ఎరువులు, ఈ–క్రాప్ రిజిస్ట్రేషన్ తదితరాల్లో రైతులకు చేదోడుగా ఉంటున్నాయి. దేశానికే ఆర్‌బీకేలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం సైతం దీనిపై ఆసక్తి చూపుతోంది.

- ఆర్‌బీకేలతో పండుగలా వ్యవసాయం
- విత్తు నుంచి విక్రయం వరకు రైతుకు చేదోడు
- చిన్నగొట్టిగల్లు మండలంలో 10 కేంద్రాలు
- సాగు లాభసాటిగా మారిందంటున్న రైతులు


రైతు భరోసా కేంద్రం

భాకరాపేట : విత్తనం మొదలు పంట అమ్మకం వరకూ రైతు భరోసా కేంద్రాలు కీలకంగా మారాయి. పంట రుణాలు, ఇన్సూరెన్స్, గిట్టుబాటు ధర కల్పించేలా రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. రైతులకు సంబంధించిన ప్రతి అంశం రైతు భరోసా కేంద్రాల ద్వారానే నడుస్తున్నాయి. ప్రస్తుతం ట్రాక్టర్లు, యంత్రాల పంపిణీ కూడా రైతు భరోసా కేంద్రాలే చూస్తున్నాయి. ఈ కేంద్రాల్లో కీలకమైన భూసారం, ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షలు చేపడుతున్నారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులను శిక్షణ ఇచ్చి ఈ కేంద్రాల్లో ప్రభుత్వం నియమించింది.

ప్రయోజనాలివే....

- రైతులకు అధిక ఆదాయం, ప్రజలకు ఆహార భద్రత ప్రధాన ఉద్దేశం
- నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ, భూసార పరీక్షలు
- భూసార పరీక్షల ఆధారంగా ఏయే పంటలు చేసుకోవచ్చో సలహా ఇస్తారు. మంచి విత్తనాల పంపిణీ
- రసాయనాల వినియోగం తగ్గించి, ప్రకృతి సేంద్రియ పద్ధతుల ప్రోత్సాహం
- అగ్రీ షాప్స్ నుంచి వ్యవసాయ పరికరాలు, సస్యరక్షణ, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ మెలకువలపై అవగాహన
- ఇ–క్రాప్ బుకింగ్‌కు రైతుకు తోడ్పడతారు.

చిన్నగొట్టిగల్లు మండలంలో ఆర్‌బీకేలతో అందిన సేవలు

ఆర్‌బీకేలు– 10
పంటల సాగు విస్తీర్ణం: 11,337 ఎకరాలు
పంటలు: వరి, చెరుకు, మామిడి, పట్టు, టమాట, కూరగాయలు
ఎరువుల అమ్మకాలు: 500 టన్నులు (యూరియా, కాంప్లెక్స్ తదితరాలు)
రైతు భరోసా : 4,824 మందికి రూ.17,26,66,500
సున్నా వడ్డీ పథకం కింద లబ్ధి : 4,619 మందికి రూ.2,09,41,337
పంట నష్ట పరిహారం: 968 మందికి రూ.43,37,235
క్రాప్ ఇన్సూరెన్స్ : 413 మందికి 11,62,711
సెరికల్చర్ షెడ్లు: 06
ప్యాక్ హౌస్‌లు:02
కలెక్షన్ సెంటర్లు:07

- విత్తనం వేసింది మొదలు మార్కెటింగ్, డిమాండ్, సరఫరా వరకు తోడ్పాటు.

పెట్టుబడి భారం తగ్గింది


ఆర్బీకేల ఏర్పాటుతో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతోంది. గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. గతంలో ఎరువుల దుకాణం నుంచి ఒక్కో బస్తా రవాణకు రూ.50 ఖర్చు పెట్టాల్సి వచ్చేది. ఈమొత్తం ఆదా అవుతోంది. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

– రఘునాథ, రైతు, బండారువాండ్లపల్లె

సబ్సిడీ విత్తనాలు పల్లెలోనే..


ఆర్‌బీకేల ఏర్పాటుతో సబ్సిడీ విత్తనాలు పల్లెలోనే అందుబాటులోకి వచ్చాయి. పొలాల వద్దకే విత్తనాలు వచ్చినట్లు అనిపిస్తుంది. దీంతో పాటు విత్తనాలు నాణ్యత లేకపోతే అక్కడే చూసుకుని తిరిగి ఇచ్చేస్తే వేరే ఇస్తున్నారు. చాలా సౌలభ్యంగా ఉంది. ముఖ్యమంత్రి జగనన్న రైతు పక్షపాతిగా మారారు.

– గిరి, రైతు, దేవరకొండ

భూసార పరీక్షలు


భూసార పరీక్షలు చేసి ఏ పంట పెట్టవచ్చు, ఏ ఎరువులు అవసరం, సేంద్రియ ఎరువుల తయారీ, వాడకంపై ఆర్‌బీకే సిబ్బంది పొలంలోనే అవగాహన కల్పిస్తున్నారు. పంట నాణ్యత, దిగుబడులు సాధించేందుకు ఆర్‌బీకేలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. నిజంగా ఇది రైతు ప్రభుత్వమే.

– హరి, రైతు, కుమ్మరపల్లె

అందుబాటులో కలెక్షన్ సెంటర్లు


పంటలను అమ్ముకునేందుకు వీలుగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో కలెక్షన్ సెంటర్లు వచ్చాయి. ప్రస్తుతం మామిడిని మాత్రమే సేకరిస్తున్నారు. రాబోయే రోజుల్లో అన్ని రకాల ధాన్యాలు సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

– నలపరెడ్డి, రైతు, బోడిరెడ్డిగారిపల్లె

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట


ఎగవూరు పల్లెబాటలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

- దిగవూరు, ఎగవూరు పంచాయతీల్లో పల్లెబాట
- జగనన్నకు జేజేలు పలికిన గ్రామస్తులు
- చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ప్రతిన


గాండ్లపల్లె పల్లెబాటలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట : గ్రామీణాభివృద్ధికి, సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తమ్ముడి తనయుడు చెవిరెడ్డి ఆకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎగవూరు సర్పంచ్ కుమారి, మాజీ సర్పంచ్ దేవప్రసాద్ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం సాగింది. దిగవూరు పంచాయతీ గాండ్లపల్లె గ్రామంలో గ్రామస్తుల ఆత్మీయ స్వాగతంతో పల్లెబాట ప్రారంభమైంది. ప్రతి పల్లెలో పల్లెబాట కార్యక్రమానికి వచ్చిన నాయకులు పూల మాలలు, హారతులతో స్వాగతం పలుకుతూ జై జగన్.. జైజై జగన్ నినాదాలను మార్మోగించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో చేపట్టిన అభివృద్ధికి జేజేలు పలికారు. ఎంపీపీ మాట్లాడుతూ తుడా నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినట్లు వివరించారు. తాగునీరు, రోడ్లు, భవనాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. చెవిరెడ్డి కుటుంబం చేపట్టిన అభివృద్ధికి ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని భారీ మెజారిటీతోనే గెలిపించుకుంటామని గ్రామ గ్రామాన ప్రజలు ప్రతిన బూనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూప, ఎంపీటీసీ సభ్యురాలు అమరావతి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు గురుశంకర్, అక్బర్, మహేంద్రరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.